సంపాదకీయం

విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు. ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷–లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ – జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. ÷న్న చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్. దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యు గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోడీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. అదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది. ఆ తర్వాత మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించి వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలను, వార్తలను ఖండించారు.

ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్ నవంబర్ 27(ప్రజాదర్బార్)

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటుతో బుధవారం తెల్లవారు ఝామున హఠాన్మరణం పొందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ..విద్యార్థి ఉద్యమం నుండే చురుకైన పాత్ర పోషిస్తూ అంచలం చలుగా ఎదుగుతూ ఈనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా బలమైన ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ప్రజలకు కార్మికులకు నిరంతరం సేవ చేస్తున్న ఒక గొప్ప విప్లవ కారుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. పుట్టుక మరణం సహజమైనవే కానీ బ్రతికినన్ని రోజులు ప్రజల కోసం పనిచేయడం ప్రజల కోసం ఆలోచన చేయడం అనేది ఒక విప్లవకారుడికే సాధ్యం అవుతుందని ఆయన గుర్తు చేశారు. ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఓ. యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ యాదగిరి జంగయ్య జిల్లా సమితి సభ్యులు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి దత్తు నాయక్ చందు యాదవ్ నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు ఆఫీస్ కార్యదర్శి సత్యనారాయణ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన

మక్తల్ నవంబర్ 27 ప్రజా దర్బార్

మక్తల్ నియోజకవర్గంలో బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లామహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ. బాలల పరిరక్షణ విభాగం నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు కేరళ స్కూల్ లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులు గురించి మరియు బాలల చట్టలు అయినా బాల్య వివాహ నిషేధ చట్టం 2006 బాలకార్మిక చట్టం గురించి అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షణ కల్పించే చట్టం గురించి అవగాహన కల్పించారు. జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింలు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు అనాధ పిల్లలు గురించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి పిల్లలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కేరళ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ రమేష్ రావు కరస్పాండెంట్ మీరా మేడం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు పిల్లలు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు విజయ్ కుమార్ కౌన్సిలర్ (DCPU) కవిత లీగల్ ఆఫీసర్ (DCPU) సుజాత అవుట్ రీచ్ వర్కర్ (DCPU) నర్సింలు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి..

బడులకు బలహీనలకు పూర్తి భరోసా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

ప్రజా ధర్బార్ నవాబుపేట్ (నవంబర్ 27) న్యూస్ :

నవాబ్ పేటలో బాధితులకు సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీం భరత్. సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు. బుధవారం నవాబ్ పేట్ మండలంలోని చించల్ పేట్, నవాబ్ పేట్,మధారం, మాదిరెడ్డిపల్లి గ్రామాలకు సంబందించిన

- భాస్కర్ రెడ్డి 42.500 నవాబ్ పేట్
- శంకరయ్య నవాబ్ పేట్ 60 వేలు
- బి. వసంతం మాదారం 60వేలు
- జీ. చంద్రయ్య మాదారం రూ. 41,500
- కాలే రాం చంద్రయ్య చించల్ పేట్ రూ. 48,500
- పెంటయ్య చించల్ పేట్ 60వేలు
- మాణిక్య రెడ్డి మాదిరెడ్డి పల్లి రూ. 28వేలు

సీఎం సహాయక నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పెట్ మండల అధ్యక్షులు, మేడిపల్లి వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి ప్రెసిడెంట్ లు , చైర్మన్లు , మాజీ సర్పంచ్ లు సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లుమహమ్మద్ ఇక్బాల్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బండయ్య గౌడ్, యాదగిరి, మంజుల, ఆనంద్, షౌరావ్, రాములు, అశోక్ ముద్రాజ్, శేఖర్, కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మతపరమైనటువంటి దేవాలయాల్లో సీసీ కెమెరాలను అమర్చుకోండి

సీఐ ప్రమోద్ కుమార్

ఆమనగల్ ప్రతినిధి నవంబర్ 27 ప్రజా దర్బార్ :

ఆమనగల్ మండలంలోని మతపరమైనటువంటి దేవాలయాల్లో దేవాలయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చు కోవాలని పలు ప్రదేశాల్లో దేవాలయంలో ఉన్నటువంటి దేవుళ్ళ రక్షణ కొరకు అక్కడున్నటువంటి విగ్రహా ఆలయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను కచ్చితంగా అమర్చుకోవాలని ఆమనగల్ మండలంలోని చర్చలు దేవాలయాలు మసీదులు 66 ఉన్నట్లు ప్రమోద్ కుమార్ తెలిపారు కావున అందరూ కులమత బేధం లేకుండా నీ మతాలవారు సారాంశం ఒకటే దేవుళ్ళు అవతారాలు వేరైనా ప్రజలను కాపాడి వారి కోరికలను తీర్చి వారు ఆరోగ్యంగా ఉండడానికి అందరి మతాల దేవుళ్లను కులుస్తున్నారని దేవాలయాల్లో కొన్ని సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో కచ్చితంగా సి సి కెమెరాలను దేవాలయంలో మర్చిపోవాలని చర్చిల పాస్టర్లకు దేవాలయ పూజారులకు మసీదు నిర్వాహకులకు తెలియజేశారు కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ మత పెద్దలు సామాజిక కార్యకర్త పాపిశెట్టి రాము ఖాదర్ మరియు రామకృష్ణ అన్ని దేవాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Vth SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT HYDERABAD.

O.S. No: 625 of 2024

Between
1. Smt. Gullapalli Vijaya Lakshmi, W/o Late G.Murali Gopala Krishna Murthy, Aged: 79 years, Occ: Household,
2. Sri Gullapalli SrinivasS/o Late G. Murali Gopala Krishna Murthy, Aged: 55 years, Occ: Business,
All are R/o 6-2-663/4 Chintal Basti, Hyd, T.S500004 ...PLAINTIFFS

AND

1. The Tahsildar,Office of Tahsildar and Executive Magistrate, Himayath Nagar Mandal, Hyderabad District, Telangana
2. All concerned ...DEFENDANTS

To,
All Concern

Please take notice that the above named Plaintiffs have filed the above case to declare them as Legal heirs of Deceased Late G. Murali Gopala Krishna Murthy and G Seshu Kumar leaving behind them the plaintiffs herein as their Legal heirs and if anybody has got any objection(s) for the same may file their objection and appear on **10-01-2025**, before the above Hon'ble Vth Senior Civil Judge Court, Hyderabad at 10:30 AM. And if no objections received on that day then the Hon'ble Court may decide the matter as per the discretion on their merits.

SUIT SCHEDULE PROPERTY

Flat No:604, on VI floor in Vipanchi Estate, Hyderguda, Hyderabad, bearing Municipal No:3-5-874/A, Bounded by. **North:** Neighbouring Flat, **East:** Corridor, **West:** Open to Sky, **South:** Open to Sky

M/S VR RAMESH , Advocate & Associates
Off: plot no 7, Ushodaya Colony, Hyd, TS.
Cell: 8328019084

ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400 098.
సిఐఎన్ నం: L67120MH2008PLC181833
బ్రాంచ్ ఆఫీస్: హైదరాబాద్

L&T Finance

తనఖాగా ఉంచిన ఆస్తి విక్రయానికి బహిరంగ వేలం

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002లోని 54) అమలు కింద మరియు సదరు చట్టం కింద దఖలైన అధికారాలను వినియోగించుకుని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తన బకాయిలను మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు తదితర వాటిని రికవరి చేసేందుకు ఈ కింది ఆస్తిని "**ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన**" **మరియు** "**ఏ స్థితిలో ఉన్నది ఆ స్థితి**"లో "**బహిరంగ వేలం**" ద్వారా వేలం నిర్వహిస్తున్నారు.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్యూరిటీగా ఉంచిన ఆస్తి	లోన్ అకౌంట్ నంబరు	భౌతిక స్వాధీనం చేసుకోవడమైనది	ధరావతు సొమ్ము ఆర్‌పిలో 10% లేదా ఎక్కువ (రోల్లో)	25.11.2024 నాటికి చెల్లించవలసివున్న మొత్తం బకాయి	రిజర్వు ధర (రోల్లో)	తనిఖీ తేదీ	వేలం తేదీ మరియు సమయం
1. నందిగామ శివ ప్రసాద్ 2. నందిగామ పల్లవి	**షెడ్యూలు–I** ప్రాపర్టీ యొక్క చిరునామా: ఫ్లాట్ నం. 104, మొదటి అంతస్తు 694 చదరపు గజాల్లో 33 చ.గజాల భూమిలో అవిభాజిక వాటాతో కలుపుకొని విస్తీర్ణం 696 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని). ముషీరాబాద్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ఇండియా 500020 చిరునామాలో ఉన్న 1/5/80, 81, 124 నుంచి 134 నంబరు గల ప్రాంగణం మొత్తంలో నిర్మించిన శ్రీ సాయి లక్ష్మీస్, హనుమాన్ ఎన్‌క్లేవ్‌గా తెలిసిన భవనం. సరిహద్దులు: తూర్పు – రోడ్డు మరియు ఓపెన్ టు స్కై; పడమర – కారిడార్ మరియు మెట్లు; ఉత్తరం – ఫ్లాట్ నం. 103; దక్షిణం – ఓపెన్ టు స్కై	HYDHL17000254	07/11/2023	₹1,92,550/-	₹24,43,920.81/-	₹19,25,505/-	అన్ని పని దినాలలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.30 వరకు ముందస్తు నియామకంతో	19-12-2024 న మధ్యాహ్నం 12.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు

బహిరంగ వేలం నియమ నిబంధనలు

1. ఇ-వేలం అమ్మకాలు అధికారిత ఆఫీసర్ ద్వారా ఆన్‌లైన్‌లో https://sarfaesi.auctiontiger.net/EPROC/ వెబ్‌సైట్ ద్వారా SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఎయిడ్ మరియు పబ్లిక్ ఇ-వేలం విధానం ద్వారా నిర్వహిస్తున్నారు.
2. ఇక్కడ పైన వివరించిన తేదీ మరియు సమయంలో బహిరంగ ఇ-వేలం నిర్వహించబడుతుంది, పైన పేర్కొన్న సెక్యూరిటీగా ఉంచిన ఆస్తిని "**ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన**" **మరియు** "**ఏది ఉంటే అదే**" **స్థితిలో విక్రయించబడుతుంది.**
3. బహిరంగ ఇ-వేలంలో పాల్గొనాలంటే, కొనుగోలుదారులు/బిడ్డర్లు పాన్ కార్డు, ఒకవేళ కంపెనీ అయితే బోర్డు తీర్మానాల మరియు చిరునామా ధృవీకరణ కాపీలతో పాటు సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధరలో 10% మొత్తాన్ని రిఫండబుల్ ధరావతు సొమ్ము చెల్లింపు వివరాలను **18/12/2024** లోపు సమర్పించాలి.
4. బహిరంగ ఇ-వేలంలో సఫలం కాని మిగతా బిడ్డర్లందరి ఇఎండిని బహిరంగ ఇ-వేలం ముగిసిన 7 రోజుల లోపు ఎల్‌టిఎచ్‌ఎఫ్ రిఫండ్ చేస్తుంది. ఇఎండికి వడ్డీ చెల్లించబడదు.
5. సఫలమైన కొనుగోలుదారు/బిడ్డరు తన/దాని ఆఫర్‌లో 25% (ఇఎండితో కలుపుకొని) మొత్తాన్ని ముంబయిలో చెల్లించేలా "ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో డి.డి./పి.ఒ. రూపంలో **19/12/2024**న 18.00 గంటలకు లేదా ముందుగా, అంటే ఇ-వేలం రోజున లేదా మరుసటి రోజున, అనగా **20/12/2024**న డిపాజిట్ చేయాలి, ఈ డిపాజిట్‌ని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌తో ధృవీకరించుకోవాలి, ఈ విషయంలో విఫలమైతే, వేలం విఫలమైనట్లుగా భావించబడుతుంది మరియు సఫలమైన సదరు బిడ్డరు యొక్క ఇఎండి జప్తు చేయబడుతుంది. చెల్లించవలసిన మిగతా సొమ్ము, అనగా కొనుగోలు ధరలో 75% మొత్తాన్ని కొనుగోలుదారు స్థిరాస్తి విక్రయం ధృవీకరించబడిన తేదీ నుంచి పదిహేనవ రోజున లేదా చట్టంలోని నిబంధనల ప్రకారం పొడిగించిన వ్యవధి లోపు ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాలి.
6. ఈ ఆస్తిని సందర్శించేందుకు లేదా మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి "**పేరు – సతీషా ఆర్. సంప్రదించవలసిన నం. 9738141146, ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నం. 303, 3వ అంతస్తు మరియు యూనిట్ నం. 803, 8వ అంతస్తు, టి19 టవర్స్, మున్సిపల్ నం. 5-4-156, 157, 173 నుంచి 176, 177, 178, 179 మరియు 184/2, ఇందిరా నగర్, గిన్నాలా కాంపౌండ్, ఎం.జి. రోడ్డు, సికింద్రాబాద్–500003 మరియు సంతోష్ తివారి, సంప్రదించవలసిన నం. 9920490126, ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్: 6 వ అంతస్తు, బృందావన్ బిల్డింగ్, ఫ్లాట్ నం.177, కలీనా, సిఎస్‌టి రోడ్, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయ్ – 400098.**" ఇ-వేలంలో ఏ దశలోనైనా, అధీకృత అధికారి బిడ్/ఆఫర్‌ని స్వీకరించవచ్చు/ తిరస్కరించవచ్చు/ మార్చవచ్చు/ రద్దుచేయవచ్చు లేదా కారణం ఏదీ ఇవ్వకుండానే మరియు ముందుగా నోటీసు ఏదీ ఇవ్వకుండానే వేలంని వాయిదావేయవచ్చు.
7. వర్తించే చట్టం ప్రకారం ఆస్తిని అతని/ఆమె/సంస్థ పేరుతో కన్వే/డెలివర్ చేయడానికి చెల్లించవలసివున్న చట్టబద్ధ బకాయిలు, పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తదితర వాటిని కొనుగోలుదార/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది.
8. సదరు బకాయిలు చెల్లించవలసిన బాధ్యత ఉన్న రుణగ్రహీత/గ్యారంటార్లు ఈ విక్రయ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8 (6) కింద నోటీసుగా పరిగణించవలెను.
9. పైన తెలియజేసిన బకాయిలను పూర్తిగా సదరు ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా కోరడమైనది. సదరు బకాయిలు చెల్లించడంలో విఫలమైన పక్షంలో సర్ఫేసి చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం ఆస్తిని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ విక్రయిస్తుంది.
10. ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి ముందుగా రాతపూర్వకంగా సమ్మతి తీసుకోకుండా నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం, లీజు లేదా ఇతర రూపంలో బదిలీ చేయకుండా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా నిలువరించడమైనది.

తేదీ: 28.11.2024
స్థలం: హైదరాబాద్

సంతకంచేసినవారు
అధీకృత అధికారి
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున